న్నాయి. గుండెలదురుతున్నాయి. శరీరం చమటతో తడిసి ముద్దవుతోంది. బలిపీఠం దగ్గరకు వెళ్ళే బలిపశువులా పిల్లల్ని లేపుదామన్న తలంపుతో ముందుకు వెళ్ళే అతను రెండడుగులు ముందుకు వెళ్ళినవాడల్లా వెనక్కి వచ్చాడు.

"నీవు చేస్తున్నపనిఉచితమేనా? అలోంచే చేస్తున్నావా? అంతరాత్మ నిలదీసి నిడుగుతున్నట్లు అనిపించింది.

అ

యీ జీవితంలో రాజీ పడలేక యీ జీవితానికి అతీతమైన మార్గాన్ని వెతకడానికి ఇది సాధనం, అంతరాత్మకి సమాదానమిచ్చాడు. ★

# నెరవేర్చిన ప్రతిజ్ఞ

—యం. వసంత

అది రాత్రి 12 గంటలసమయం శారద ఇంకా ఏదో చదువుకుంటూనే ఉంది. అప్పుడే ఆఫీస్ ఎకౌంట్స్ పూర్తి చేసి పడుకోవటానికి తన గదిలోకి వెళ్ళబోతున్న శేఖర్ చెల్లెలు ఇంకా చదువుతూ ఉండటముచూసి ఎంతో బాధపడతాడు. రాత్రి 12 గంటలవరకు చదవటము, పగలు వదినకు పనిలో సాయపడటము, పాపను ఆడించటము. వీలు చిక్కినపుడు తనకు సాయం చేయటం ఒకక్షణం గూడ తీరిక యుండదు. దీనికంతకు కారణం తనే అని బాధపడుతూ నిద్రలోకి జారుకుంటాడు శేఖర్.

శారదకు స్నేహితురాలు "విజయ" "శారదా! శారదా! ఏమిటలా ఎప్పుడూ దిగులుగా ఉంటావు! నేను ఎన్నికబుర్లు చెప్పినా నువ్వసలు మాట్లాడవు. అసలు హుషారుగానే ఉండవు. కారణమేమిటో నాతో చెప్పిగూడదా- మూడు సంవత్సరాల నుండి చూస్తున్నాను నీ బాధ ఏమిటో నాకర్థం కావటంలేదు. నీ బాధ ఉపశమనానికి నావల్ల ఏమైనాసాధ్యమైతే తప్పక చేస్తాను ప్రతిమిలాడింది విజయ

విజయ అనునయవచనాలతో ఇన్ని రోజులనుండి కూడగట్టుకొన్న దుఃఖం ఒక్కసారిగా పెల్లుబికి పైకి వచ్చింది శారదకు. ఆ దుఃఖాన్ని ఆపటం విజయతరంగాక అలా చూస్తూ కూర్చుంది.

కొంచెం సేపటికి శారద తేరుకొని విజయతో ఇలా అంటుంది. "నీమనస్సు మంచిదికాబట్టి ఎదుటివారి కష్టసుఖాలు అర్థం చేసుకోగల అవకాశంలభించింది.

నీలాటి ఉత్తమురాలు నా కధ వింటా వంటే నా ఆనందానికిఅవదులు లేకుండా పోతున్నాయి" అంటూ చెప్పసాగింది.

"మాది అతిసామాన్య కుటుంబం. మా నాన్నగారు హైస్కూలుటీచరుగా పనిచేసేవారు. మా అన్నయ్య, నేను ఇద్దరమే అవటంవలన మమ్మల్నిఅల్లారు ముద్దుగా పెంచారు. ఎన్ని కష్టాలనైనా మా అమ్మా-నాన్న భరించేవారే కాని మా కసలు కష్టమంటే, దుఃఖమంటే ఏమిటో గూడా తెలియనిచ్చేవారుకాదు. ఆ వచ్చే జీతంతో ఎంతో పొందికగా ఇల్లు గడుపుతూ మాకు చదువులు చెప్పించటం మొదలుపెట్టారు. తనలాగా తనపిల్లలు టీచర్లు కాకూడదని ఇంకాఉన్నతమయిన విద్యావంతులు కావాలని ఎన్నో కలలు కనేవారు. కాని వారిఆశనిరాశే అయింది జబ్బుతో మంచానపడ్డాడు.

దానితో అన్నయ్య చదువును బి.ఎ తోనే ఆపివేయవలసి వచ్చింది. నాన్నగారి స్నేహితుడు ఒకరు మా పరిస్థితుల నర్థం చేసుకొనిఅన్నయ్యకు తనకంపెనీలోనే ఉద్యోగం యిచ్చారు. నాకా సంవత్సరంలో ఇంటర్ అయిపోయింది. అన్నయ్య కొచ్చే జీతంఇంటిఖర్చులకే చాలెదికాదు. డాక్టర్ నాన్నగారికి టిబి అని తేల్చారు: దానితో మా అమ్మమరీ దిగులు పడిపోయింది. చివరికి డాక్టర్ నాన్నగారు ఎక్కువరోజులు బ్రతకరని తేల్చారు. అమ్మా, నాన్నఇద్దరూ తాము బ్రతికుండగానే మాఇద్దరి పెళ్ళి చూడాలని ఎంతో ఆరాట పడ్డారు. అన్నయ్య శాంత అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. కట్నం తీసుకోలేదుకూడ- అందరూ అన్నయ్య లాంటి ఉత్తములుండరు కాబట్టి నా పెళ్ళిచేయటానికి కట్నం ఇచ్చేందుకు డబ్బులేక ప్రయత్నాలు మానుకున్నారు. ఉద్యోగంచేసి సంపాదించి ఎలాగయినా నా పెళ్ళిచేస్తానని అన్నయ్యనాన్నగారికి వాగ్దానం చేశాడు. నాన్నగారు నాచేయి అన్నయ్య చేతిలో ఉంచి ఇక భారమంతా నీదేనని ప్రశాంతంగా కన్నుమూశారునాన్నగారు పోయిన వారంరోజులకే అమ్మ కూడా మమల్ని విడిచి వెళ్ళిపోయింది. అంటూ ఊపిరిపీల్చుకొని కళ్ళు తుడుచుకొనిమరీ చెప్పటం మొదలుపెట్టింది శారద.

"నాన్నగారుపోయిన నెలరోజులకల్లా అప్పుల వాళ్ళు ఇంటిచుట్టు తిరిగటం మొదలుపెట్టారు. దానితో మావదినవిసుక్కుంటూ ఉండేది తన దురదృష్టం. కొద్ధి ఈ పాడు కొంపలోకి వచ్చిపడ్డానని గొణుక్కుంటుండేది. అన్నయ్య శాంతంగా నీతివచనాలు ఎన్ని చెప్పినా ఆమెచెవులకు సోకేవికావు. రోజూ ఒకసారైనా అన్నయ్యతో పోట్లాడుతుండేది. ఏమీ సాధించలేక అన్నయ్య ఎన్నిచెప్పినా వినిపించుకోక చివరకు పుట్టింటికి వెళ్ళిపోయింది. ఏ తల్లిదండ్రులు మాత్రం ఎన్నాళ్ళని పెళ్ళయిన ఆడపిల్లలను పుట్టింటి వద్ద ఉంచుకుంటారు. ఆఖరికి ఒకరోజున తమకుమార్తె వచ్చేసిన కారణం తెలుసుకొని వెంటనే తీసుకువచ్చి దిగబెట్టివెళ్ళారు.అన్నయ్య

సహృదయంతో ఆదరించాడు.

"అప్పుల వాళ్ళబాధ భరించలేక అన్నయ్య ఇల్లు అమ్మేశాడు ఇల్లుఅమ్మగావచ్చిన డబ్బుతో అప్పులు తీర్చిమిగిలిన 5వేలు బ్యాంకులోవేసి ఒక చిన్న ఇల్లు అద్దెకుతీసుకున్నాడు. ఇల్లుచిన్నది కావటం వలన వదిన సాధింపులుఇంకా ఎక్కువగా ఉండేవి"

"అన్నయ్యకు అతని ఆఫీసులోనే గుమాస్తా ఉద్యోగం చేసే రఘు మంచి ప్రాణస్నేహితుడు, అప్పుడప్పుడు అన్నయ్యతో పాటు మా ఇంటికివస్తూ ఉండేవాడు నేను కూడా ఒక్కోసారి వాళ్ళ సంభాషణలో పాల్గొని వాళ్ళకు ఆఫీసువర్కులో ఏదైనా సహాయం చేస్తుండేదాన్ని. నాకు కూడా రఘుమీద సదభిప్రాయంఏర్పడిందిరానురానురఘు రాకపోకలు ఎక్కువ అవసాగాయి. ప్రతి రోజూలేక రెండురోజుల కొకసారైనా వస్తూండేవాడు.

అతను ఏరోజయినా రాకపోతే నాకేమిటో దిగులుగా ఉండేది. పగలంతా పడిన సాధింపులతోటి, పనులతోటి మనశ్శాంతి లేకున్నా, రఘుతో ఒకఅరగంట మాట్లాడితే ఎంతో తృప్తిగా వుండేది. బాధలన్నీ మరచిపోయేదాన్ని. మనస్సు ప్రశాంతంగా కూడా వుండేది. అతనితో ఎంతసేపు మాట్లాడినా అన్నయ్యకూడా ఏమీ అనేవాడుకాడు. మాఇద్దరికీ ఎక్కువగా ఏకాంతాన్నే కల్పించేవాడు. అలా ఎందుకు చేసేవాడో నాకే అర్ధంకాలేదు.

ఒకరోజు అడిగాను అన్నయ్యను

# ఆకలి కేక

ఘర్షణ
సంఘర్షణల్లో
మనిషి జీవన సంకేతం
ఆకలి !
పుట్టగానే
శిశువు క్షీరధారకోసం
కెవ్వుమంటే
ఆకలి !
పెరుగుతున్న
మనిషి
అసంతృప్తితో అలమటిస్తే
ఆకలి !
అనాధ
జీవితాంతం
ప్రేమకోసం ప్రాకులాడితే
ఆకలి !
నిరుద్యోగి
జీవచ్ఛవంలా
ప్రతిక్షణమూ నిట్టూర్చితే
ఆకలి !

—బొల్లిముంత
వెంకటరమణారావు

"మీ స్నేహితుడిని ఇంటికితీసుకు వచ్చి అలా మాట్లాడకుండా వెళ్ళిపోతావేమిటన్నయ్యా అని" కాని దానికి అన్నయ్య నుండి మౌనమే సమాధానమయింది. వదిన మాత్రింఏమనుకునేది కాదు. అతను వెళ్ళిపోగానేసాధింపులు మొదలుపెట్టేది. "నీకసలు సిగ్గుందా పెళ్ళి కావలసిన పిల్లవు. ఎవరితోబడితే వాళ్ళతో గంటలకొద్ది కబుర్లు చెబుతూ కూర్చుంటావు మా బాధలు నీకేం తెలుస్తాయి తల్లీ. తిండికి మనుషుల లెక్కే గాని పనికిమాత్రం సాయపడరు" అంటుండేది. నేను కూడా రఘుతో మాట్లాడటం మానేశాను "

"శారదా? నేను మీ అన్నయ్యతో పనివుండి రాలేదు, నీతోమాట్లాడటానికే వచ్చాను. నువ్వీమధ్య అసలు నాతో మాట్లాడటంలేదు. నేనేమైనా తప్పుగా ప్రవర్తించానా. నేను మీఇంటికిరావటం నీ కిష్టంలేదు, మొదట్లో గంటలకొద్దీ కాలక్షేపం చేసేవాళ్ళం. రాను రాను అసలు మాట్లాడటమే మానేశావు నావల్ల ఏమైనా తప్పుంటే క్షమించు. నీకునాతో మాట్లాడటము ఇష్టం లేకపోతే నాతో స్పష్టంగా చెప్పేసేయి. ఇక మీఇంటికి కూడా రాను.

"ఒకరోజు అన్నయ్య, వదిన ఫస్టుషోసినిమాకు వెళ్ళేరు. నేనొక్కదాన్నే ఇంట్లో కూర్చుని ఏదో చదువుకుంటూ ఉన్నాను. ఇంతలో తలుపుతట్టిన శబ్దమైతే వెళ్ళి తలుపుతీశాను. వచ్చిందిదం రఘు. లోపలికి వచ్చి కూర్చోమన్నాను కూర్చున్నాడు." అన్నయ్య వాళ్ళులేరు సినిమాకెళ్ళారు. అన్నయ్యతో ఏమైనా పని ఉంటే రేపుదయమొచ్చి కలుసుకోండి" అన్నాను

నీకు బాధకలిగించను మీఇంటికి వచ్చింతర్వాత నీవు మాట్లాడక పోతే నా మనస్సు కసలుశాంతి ఉండటంలేదు. నీవుమాట్లాడకుండా ఉండటం నేనసలు భరించలేను. చెప్పు శారదా నేనంటే నీ కిష్టంలేదా. కాని నువ్వులేకుండా నేను బ్రతకలేను శారదా, అనుక్షణం నీవే గుర్తుకు వస్తుంటావు. నామనస్సులోనీకు తప్ప ఇంకెవరికీ చోటులేదుశారదా. నీ కిష్టమైతే మీఅన్నయ్యతో మాట్లాడినిన్ను పెళ్ళిచేసుకుంటాను. శేఖర్ తప్పకఅంగీకరిస్తాడు ఇకనీ యిష్టం చెప్పు శారదా! చెప్పవా

ఏమని చెప్పను. అన్నయ్య ఇష్టమే నాయిష్టం అన్నాను అతను వెళ్ళిపోయాడు.

ఈ సంఘటన జరిగిన వారం రోజులకు రఘు వాళ్ళమ్మగారు వచ్చారు. వాళ్ళమ్మగారు పెళ్ళయితే నచ్చిందికాని 2వేలుకట్నంకావాలనితేల్చిందిఅన్నయ్య వెంటనే ఒప్పేసుకున్నాడు. దానికి కారణం రఘు లాంటి ఉత్తముడు తనకు బావమరిదిగాలభించటమే, ముందు రెండు వేలు ఇచ్చేటట్లు పెళ్ళయిన తర్వాత మిగిలిన రెండువేలు, ఇచ్చేటట్లు ఒప్పందం చేసుకున్నారు. ఒకశుభముహూర్తాన

పెండ్లికూడా జరిగింగి, ఆరోజునాసంతో షానికి అవదులు లేవు.

నాఅంత అదృష్టవంతురాలుండదని ఎంతో మురిసిపోయాను_కానీ_ ఆఅదృష్టము ఎన్నాళ్లోవుండలేదు! పెళ్ళయిన నెల్రోజుల దగ్గర్నుండీ మాఅత్తయ్య 2 వేలు ఇవ్వలేదని మాఅన్నయ్యనూ, నన్నుకూడా తిట్టడం మొదలు పెట్టింది. అన్నయ్య డబ్బు రెండునెలల్లో సర్దుతానన్నాడు—కానీ ఆమె విన్పించుకోకుండా అ2వేలతోపాటే తిరిగి ఈగడపలో కాలు పెట్టమని నన్ను మాఅన్న దగ్గరకుపంపివేసింది_

2వేలిచ్చేంతవరకు రఘుని మాఇంటి గడప తొక్కవద్దనిశాసించింది.

వచ్చేటప్పుడు రఘువద్దకు వెళ్ళాను. అతను "నీకు చదువుకోవాలనివుంటే మీఅన్నయ్యనడిగి బిఏలోచేరు. నేను కూడా సహాయం చేస్తుంటాను_నీకు బిఏ పూర్తయ్యేలోగా 2వేలు సంపాదించి నీచేతే అమ్మకు ఇప్పిస్తాను_అంతవరకు నీవు బాధపడక తప్పదు అన్నారు."

"ఎప్పటికయినా సరే నేను ఉద్యోగముచేసి సంపాదించిన డబ్బుతోనే మీ ఇంట కాలుపెడతాను" అని వచ్చేశాను.

అన్నయ్యను ఎలాగోలా ఒప్పించి ఆయన ఆదేశంప్రకారం బి.ఏలోచేరాను నీలాటి ప్రాణస్నేహితురాలు లభించినది_ అనేకసార్లు ఆయన డబ్బు సహాయము చేసారు_ పుస్తకాలంటే నీధర్మమువల్ల కొనకుండా సరిపోయింది. ఎలాగోలా బి.ఏఫస్టుక్లాస్‌లో పాసయ్యాను_

## భావన

కవి భావనాశక్తిఅపారం
ఊహల తోటలో నిర్విరామం
అతని విహారం
కవి భావనామంత్రశక్తికి
అక్షరమొగలకున్న పదాలరేకలు
విచ్చుకొని
రసప్రియులకు విందుగావించే
పసందైన శృంగార భావాల
గులాబీలుగా
ప్రకృతారాధకుల హృదయాల
నలరించే
ప్రకృతి వర్ణనల మల్లెలుగా
భావుకుల మనస్సుల నాకర్షించే
భావోద్వేగ గీతాల సంపెంగలుగా
వెదజల్లుతూ కవితాసౌరభంఅంతటా
అందరి హృదయాలనలరిస్తాయి
అబాల గోపాలాన్ని మురిపిస్తాయి

— ఐ. సీతారమాదేవి

కానీ నాకొక్కటే దిగులు ..పాసయినా ఈనిరుద్యోగ సమస్యలో నాకు ఉద్యోగము ఎవరిస్తారు? నేనుచేయదలనుకున్న పని ఎలా సాధించగలనూ?" అంటూ విజయవంక చూసింది.

"దీనికేనా నువ్వింత బాధపడుతుంది, నాకు చెప్పిఉంటే నీకు ఏనాడో ఆడబ్బు ఇచ్చిఉండేదాన్ని_ నువ్వింత బాధపడ్తూ ఇక్కడ ఉండాల్సి వచ్చేపని ఉండేది

కాదు- అయినా ఇప్పుడయినా మించిపో యిందిలేదు। నాన్నగారి నడిగితే నాకు యీక్షణములో డబ్బిస్తారు. అవి తీసుకు వెళ్ళి మీఅత్త ముఖానకొట్టి మీరిద్దరూ సుఖంగాఉండండి. యీ స్నేహితురాలి సహాయమును కాదనకు రా। మాఇంటికి వెళదాం" అనుచూ లేచింది విజయ

"విజయా। అంత ఆవేశము పనికి రాదు, అయినా ఇప్పటికే చాలా సహా యం చేసావు. నీసహాయానికెంతో కృత జ్ఞురాలిని- నీవు తలచుకుంటే ఏదయినా చేయగలవు. నీవు 2వేలిస్తే నేను తీసుకో లేను- అంత ఋణగ్రస్థురాల్ని కాలేను- నీకునామీద అంతజాలిగావుంటే మీనాన్న గారితోచెప్పి ఏదయినా ఉద్యోగము ఇప్పించు. ఎప్పటికయినా ఉద్యోగముచేసి సంపాదించిన డబ్బుతోనేమాఅత్తగారింట కాలుపెట్టాలని ప్రతిజ్ఞ చేసుకొనే యీ చదువులో దిగాను-చదువు పూర్తిచేశాను అదికూడా నెరవేర్చుకుంటే నాకునంతృప్తిగా ఉంటుంది.

"సరే। నీఇష్టప్రకారమేకానీ. నాన్న గారితోచెప్పి ఉద్యోగము ఇప్పిస్తాను" అంది విజయ.

"నీమేలు జన్మలో మరచిపోలేను విజయా।"

శారదా। ఇక్కడ కూర్చున్నావేమిటి?

"ఇంట్లో ఏమీతోచకపోతే. పాపను తీసుకొని యిలావచ్చాను. ఈపాపే అన్నయ్యగారిపాప. ఎంత బాగుందో చూడండి"

# వలస

వలస పోతున్నారో
కూలన్నలోలు
కూలి తల్లి అక్క-లంతచెల్లిలంత
వలస పోతున్నారో
కూలి తల్లి బిడ్డ లోలు
॥వలస॥

భూస్వాములంత కూడి
భూములు గుంజినారో
ధనవంతులంత చేరి
గుడిసెలు పీకినారో
ఉన్న భూమి పోయి, త్రాగ
గంజిలేక
విలువ నీడపోయి, కట్టుగుడ్డ
కరువై
॥వలస॥

గీ పల్లెసీమ నొదలి
గా పట్టణాల కేసి
గీ పట్టణాలు వదలి
గా రాష్ట్రాల కేసి
ఉన్న దేశ మొదలి, దూర దేశ
మేగి
చావు రాక- బ్రతుకలేక,
బ్రతకలేక- చావురాక
॥వలస॥

--గ్రంథే జగన్‌మోహన్

అవును "అచ్చునీలాగే ఉంది"

"అలాగా"

"అదిసరేగాని నీఉద్యోగంఎలాఉంది. చూశావా శారదా! నాలాంటి వాడ్ని చేసుకొని ఎన్ని కష్టాలనుభవిస్తున్నావో- నిన్నుసుఖపెట్టలేకపోగా నీచేత ఉద్యోగం కూడా చేయిస్తున్నాను, నాఅంత దుర్మార్గుడు ఉండడుశారదా। నన్ను క్షమించు శారదా। ఈనాల్గేళ్ళనుండి ఓవర్ టైమ్ వర్క్ చేసి కష్టపడి ఎలాగోలా 3 వేలు సంపాదించాను- రేపే నిన్ను తీసుకెళతాను- నీచేతే అమ్మకు 2వేలుఇప్పిస్తాను వెయ్యిరూపాయలుపెట్టి నీకుబట్టలు కొంటాను. బజారుకు వెళదామురా!"—

"నాకిప్పుడేంవద్దు, మీ మూడువేలు మీదగ్గరేఉంచండి. లేకపోతే బ్యాంకులో వేయండి- ఎందుకయినా అవసర ముంటుంది- నేనుఉద్యోగముచేసి సంపాదించినవికూడా మూడువేలు. పూర్తయింది- వెయ్యి అన్నయ్యగారిపాపపేర బ్యాంకులో వేశాను- మిగిలిన రెండువేలతో నేనే రేపు అత్తవారింట కాలు పెట్టబోతున్నాను శారదా! నీవు చేసిన ప్రతిజ్ఞనెరవేర్చుకున్నావు- ఎలాగయినా ఘటికురాలివే"

"మరేమనుకున్నారుశారదంటేశారదే ఇకమనల్నెవరూ విడదీయలేరు- మన బంధం ఇకఎన్నటికీ వీడిపోదు"

"ఈరోజు నాప్రాణ స్నేహితురాలు పెళ్ళి, రండి వెళదాం అంటూ ఆప్రాణ స్నేహితురాలయిన విజయకు మనస్సులోనే అభినందనలు తెలియజేసుకుంటూ బయలుదేరారు" శారదా రఘు. ★


Join Your Child in

**St. JOHN'S PUBLIC SCHOOL**

Sponsored by

St. John's Educational Society

Sai Nagar, Near Benz Circle, VIJAYAWADA-8

**English Medium - Central Syllabus**

**L. K. G to X CLASS**

To Promote High Standards in the field of Education

Admission is open to all Admissions have started for 1989-90 Application Forms and Prospectus will be available in the School office from 9 a.m. to 5 p.m.

ADMISSIONS STARTED

RUSH FOR ADMISSION

THE SCHOOL REOPENS ON 14-6-1989

Contact Phone :
Resid : 67497
School ; 67140

T. S. THYAGARAJU
M.A., M.B.A.,
Secretary & Correspondent.